జగిత్యాల: వేదికపై గురువులతో పూర్వ విద్యార్థులు

మెట్‌పల్లి రూరల్: వెల్లుల్లలో..

పెగడపల్లి: మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో..

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాలు

జగిత్యాల, మే 26: జిల్లా కేంద్రంలోని శారదా విద్యానిలయం 1998-99 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం స్థానిక ఓ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించి, శాలువాలతో సత్కరించారు. పూర్వ విద్యార్థులు గడ్డం ఆనంద రెడ్డి, కట్ట సంతోష్ కుమార్, అపర్ణ, నూకపెల్లి సంధ్యారాణి, గాదె ప్రదీప్, చంద్ర మోహన్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్, మే 26: మెట్‌పల్లి మండలం వెల్లుల్ల జడ్పీ ఉన్నత పాఠశాల 1998-99 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం స్థానిక ఓ గార్డెన్‌లో నిర్వహించారు. విద్యార్థులంతా ఒకచోట కలిసి తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఆహ్వానించి శాలువాలతో సన్మానించారు. అనంతరం సహపంక్తి భోజనం చేసి ఉత్సాహంగా గడిపారు.

పెగడపల్లి, మే 26: పెగడపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో 2004-05 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తమకు విద్యాబుద్ధులు చెప్పిన గురువులు కిషన్‌రావు, తదితరులను ఆహ్వానించి సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు స్వామి, నరేశ్, మహేశ్, మాధవి తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల, మే 26: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2004- 07 విద్యా సంవత్సరంలో డిగ్రీ చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కళాశాల ఆవరణలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా 17 ఏళ్ల తర్వాత ఒక్కచోట చేరిన విద్యార్థులు తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకొని రోజంతా ఉత్సాహంగా గడిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకులను ఆహ్వానించి శాలువాలతో సన్మానించారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వాసవి, అధ్యాపకులు కిషన్, విజయ్, మేడి కిషన్, చంద్రశేఖర్, పూర్వ విద్యార్థులు గిరి బాబు, కిశోర్, రవి, వెంకటేశ్, ధనుంజయ్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ లైన్లకు మరమ్మతులు చేపట్టాలి

- ఎస్ఈ సత్యనారాయణ
- ఈదురుగాలులు, వర్షానికి దెబ్బతిన్న స్తంభాలు, లైన్ల పరిశీలన

మల్లాపూర్: మండల కేంద్రంలో విరిగిన స్తంభాన్ని పరిశీలిస్తున్న ఎస్ఈ సత్యనారాయణ

మల్లాపూర్, మే 26: మల్లాపూర్ సెక్షన్ పరిధిలో ఈదురుగాలులతో కురిసిన వర్షానికి దెబ్బతిన్న విద్యుత్ లైన్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఎస్ఈ సత్యనారాయణ సిబ్బందిని ఆదేశించారు. మల్లాపూర్ సెక్షన్ పరిధిలోని రత్నాపూర్, గొర్రెపల్లి, రాందాస్‌పేట ఫీడర్ల పరిధిలో ఇటీవల ఈదురుగాలులతో కురిసిన వర్షానికి దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు, లైన్లను ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ, ప్రజలు, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండ తగిన చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. సెక్షన్ పరిధిలో సుమారు రూ. 8 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఈ తిరుపతి, ఏడీఈ శ్రీనివాస్‌రావు, ఏఈ వినీత్‌రెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి, మే 26: మేడిపల్లి మండలం దమ్మన్నపేట, భీమారం మండలం వెంకట్రావుపేట, ఒడ్యాడ్, కథలాపూర్ మండలం గంభీర్‌పూర్, తాండ్రియాల గ్రామాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షానికి దెబ్బతిన్న స్తంభాలను జగిత్యాల ఎస్ఈ సత్యనారాయణ, మెట్‌పల్లి విద్యుత్ డివిజనల్ ఇంజినీర్ పెందోట తిరుపతి పరిశీలించారు. మరమ్మతులు త్వరగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. కాగా, సకాలంలో స్పందించి ఎలాంటి ప్రాణనష్టం జరుగకుండా శనివారం రాత్రి వరకు విద్యుత్ సరఫరా పునరుద్ధరించిన సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో కోరుట్ల రూరల్ ఏడీ బొప్పరాతి రఘుపతి, ఏఈలు భూమేశ్వర్, నవీన్, సబ్‌ఇంజినీర్లు సతీశ్, హరిప్రసాద్, సిబ్బంది అశోక్‌రెడ్డి, మిష్కిన్, శ్రీనివాస్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం జిల్లా కార్యవర్గం

ఎన్నికైన జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు

జగిత్యాల టౌన్, మే 26: జిల్లా కేంద్రంలోని మున్నూరుకాపు సంఘ భవనంలో జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా వొడ్నాల రాజశేఖర్, ప్రధాన కార్యదర్శిగా చిట్ల రమణ ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా రాచకొండ శ్రీరాములు, పాపాల మల్లికార్జున్, పల్లికొండ మహేశ్ వ్యవహరించారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను సంఘం ఆయా మండలాల ప్రతినిధులు సన్మానించారు. సమావేశంలో బండారి రాజ్‌కుమార్, రాజన్న, జున్ను రాజేందర్, శీలం సురేందర్, మసర్తి రమేశ్, గంగాధర్, నెల్ల రాజేశ్వర్‌రెడ్డి, ఆరె మల్లేశం, నర్సారెడ్డి, మార్గం నరేశ్, తేలు రాజు, సిరినేని మల్లేశం, సంగి శేఖర్, సత్తి రాజ్‌కుమార్, వొజ్జల శ్రీనివాస్, మహేశ్, చెదలు సత్యనారాయణ, శ్రీనివాస్, వెంకట్, మెకానిక్ రెడ్డి, గంగాధర్, సుధాకర్, నర్సారెడ్డి, నాగరాజు, నరేశ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల: సీనియర్ సిటిజన్స్ పిలుపు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

సీనియర్ సిటిజన్ల సమస్యలు పరిష్కరించాలి

కోరుట్ల, మే 26: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీనియర్ సిటిజన్ల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ కోరారు. పట్టణంలోని అసోసియేషన్ కార్యాలయంలో డివిజన్, మండల, గ్రామ ప్రతినిధులకు ఆదివారం వయోవృద్ధుల సంరక్షణ చట్టం 2007 నియమావళి 2011పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. అనంతరం అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన సీనియర్ సిటిజన్స్ పిలుపు పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా కౌన్సెలింగ్ అధికారి హన్మంత్‌రెడ్డి, ప్రతినిధులు పబ్బా శివానందం, గంటేడి రాజ్‌మోహన్, నల్ల లక్ష్మీనారాయణ, మహ్మద్ సైఫొద్దీన్, రాజయ్య, సాబిద్ అలీ, లక్ష్మీకాంతం, గంగారాం, శ్రీరాములు, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

చట్టాలు అమలు కావడం లేదు

జగిత్యాల టౌన్, మే 26: కాంగ్రెస్ హయాంలో పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులు పెరిగాయని సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో చట్టాలు సక్రమంగా అమలు కావడం లేదన్నారు. సమావేశంలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

అందుబాటులో పచ్చిరొట్ట విత్తనాలు

సారంగాపూర్, మే 26: మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయాధికారి తిరుపతి నాయక్, సహకార సంఘం అధికారులు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జీలుగ విత్తనాలు 30 కిలోల బ్యాగ్‌కు సబ్సిడీ పోనూ రూ. 1,116 చెల్లించాలని తెలిపారు. అవసరం ఉన్న రైతులు ఆధార్‌కార్డు, భూమి పట్టా పాసు పుస్తకం జిరాక్స్ ప్రతులతో సోమవారం సహకార సంఘ కార్యాలయానికి వెళ్లి విత్తనాలు తీసుకోవాలని కోరారు.

మల్యాల, మే 26: మండల కేంద్రంలోని డీసీఎంఎస్ -1, 2 కేంద్రాలతో పాటు ఆగ్రోస్ రైతు సేవాకేంద్రం, మద్దుట్ల డీసీఎంఎస్ పాయింట్, నూకపల్లి, పోతారం, మల్యాల, తక్కళ్లపల్లిలోని ప్రాథమిక సహకార కేంద్రాల్లో పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు మండల వ్యవసాయాధికారి చంద్రదీపక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అవసరమున్న రైతులు తీసుకెళ్లాలని సూచించారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

పెగడపల్లి, మే 26: విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని పెగడపల్లి క్లస్టర్ ఏఈవో మల్లేశం సూచించారు. మండల కేంద్రంలో ఆదివారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈవో మాట్లాడుతూ, నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

దుర్గ కుటుంబసభ్యులకు ఎల్వోసీ పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

ఎల్వోసీ అందజేత

జగిత్యాల, మే 26: జిల్లా కేంద్రంలోని టీఆర్‌నగర్‌కు చెందిన దుర్గ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నది. శస్త్ర చికిత్స చేయించడానికి కుటుంబసభ్యులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండగా, ఈ విషయం వార్డుకు చెందిన నాయకులు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే రూ.1.20 లక్షల ఎల్వోసీ మంజూరు చేయించారు. ఆదివారం దుర్గ కుటుంబ సభ్యులకు ఎల్వోసీ అందజేశారు. ఎమ్మెల్యేకు దుర్గ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ దామోదర్ రావు, కౌన్సిలర్ అనిల్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను శాలువాతో సత్కరిస్తున్న ఎంపీపీ రవళి దంపతులు

ఎమ్మెల్యేను కలిసిన ఎంపీపీ

మల్యాల, మే 26: మల్యాల ఎంపీపీ ఆగంతం రవళి-వంశీ దంపతులు ఆదివారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను మర్యాదపూర్వకంగా కలిసి, కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మల్యాల సహకార సంఘం అధ్యక్షుడు ముత్యాల రాంలింగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు ముత్యం శంకర్, రాజేశ్వర్‌రెడ్డి, సతీశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రహదారిపై రాకపోకలు నిలిపివేత

కొడిమ్యాల, మే 26: మండలంలోని నమిలకొండ గ్రామంలో రైల్వే గేటు వద్ద రహదారిపై సోమవారం నుంచి జూన్ 6వ తేదీ రాకపోకలు నిలిపివేస్తున్నట్లు రైల్వే అధికారులు గ్రామ పంచాయతీ కార్యాలయానికి నోటీసు జారీ చేశారు. రైలు పట్టాలకు మరమ్మతులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. నమిలకొండ, శ్రీరాములపల్లి గ్రామాల ప్రజలు గమనించి సహకరించాలని నోటీసులో కోరారు.

గణనాథుడికి హారతి ఇస్తున్న వేద పండితులు

సంకష్టహర చతుర్థి పూజలు

ధర్మపురి,మే 26: ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అనుబంధ ఆలయం శ్రీరామలింగేశ్వరాలయంలో గల గణపతి మండపంలో స్వామి వారికి సంకష్టహర చతుర్థి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్, వేదపండితులు ముత్యాలశర్మ, మధురామశర్మ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

LOST

★Thipparam Rajashekar, S/o. Chandrachari, H.No. 8-2-114, Gandhnagar Sircilla Town & Mandal Rajanna Sircilla Dist. My Pass Port No. L8218922 Lost going by Bike from House to Bus Stand any One Find call Me: 9553159151

NTK-00000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 91827 77571
91827 77194

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

జగిత్యాల, మే 26: జిల్లా కేంద్రంలోని రాంబజార్ నుంచి టవర్ వరకు, పురాణిపేట, ఎల్‌జీరామ్ లాడ్జీ ఏరియా, న్యూబస్టాండ్ ఏరియా, బీఎస్ఎన్ఎల్ టవర్ ఏరియా, నందిని టిఫిన్ సెంటర్ ఏరియా, మార్కెట్ బ్యాక్‌సైడ్, శ్రీరాంనగర్, కరీంనగర్ రోడ్డు ఏరియా, జితేందర్‌రావు పెట్రోల్ బంక్, బాంబే షాపింగ్ మాల్ నుంచి గణేశ్ టెంపుల్ వరకు, నలంద డిగ్రీ కాలేజీ ఏరియా, దేవుని గోవిందపల్లి ఏరియా, బస్ డిపో నుంచి జడ్జి బిల్డింగ్ వరకు సోమవారం ఉదయం 8 నుంచి 11.00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టౌన్ ఏఈ అశోక్ తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

కనుల పండువగా 'కొండస్వామి' రథోత్సవం

కొండస్వామి రథాన్ని లాగుతున్న భక్తులు

మెట్‌పల్లి రూరల్, మే 26: మెట్‌పల్లి మండలం జగ్గసాగర్ గ్రామ శివారులో కొండస్వామి రథోత్సవం ఆదివారం కనుల పండువగా నిర్వహించారు. కొండపై గల ఆలయం నుంచి శ్రీదేవీ, భూదేవీ సమేత వేంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులను పల్లకీలో రథం వద్దకు తీసుకువచ్చారు. అనంతరం భక్తుల హర్షధ్వానాల మధ్య పురోహితులు ఉత్సవమూర్తులను రథంపైకి చేర్చారు. వేకువజామున మూడున్నర గంటలకు వేలాది మంది భక్తజనుల మధ్య మాడుగు రథాన్ని కొండపైకి చేరుకునే ముఖద్వారం వరకు లాగారు. సాయంత్రం చక్రతీర్థం, నాగవెళ్లి తదితర పూజా కార్యక్రమాలు చేపట్టారు. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మెట్‌పల్లి ఎంపీపీ మారు సాయిరెడ్డి, కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు, తదితరులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఉత్సవ, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, కొండస్వామి దీక్షా స్వాములు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీల అసోసియేషన్ కార్యవర్గం

ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

కోరుట్ల, మే 26: పట్టణ ఆర్ఎంపీ, పీఎంపీల కార్యవర్గాన్ని ఆదివారం సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సంద శ్రీపతి, కార్యదర్శిగా కొక్కుల శ్రీనివాస్, కోశాధికారిగా సూర్యప్రకాశ్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని సంఘం ప్రతినిధులు రాజ గంగారాం, అబ్దుల్లా, ఆడెపు వెంకటేశ్, సిద్ధిఖీ, రామ్మోహన్, తదితరులు సన్మానించారు.

మానేరు విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న మానేరు విద్యా సంస్థల అధినేత అనంతరెడ్డి

కొడిమ్యాల, మే 26: మండలంలోని పూడూర్ మానేరు స్కూల్ విద్యార్థులు నేషనల్ సెమ్స్ ఒలింపియాడ్ పరీక్షలో ప్రతిభ చూపినట్లు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి తెలిపారు. విద్యార్థులను ఆదివారం ఆయన అభినందించారు. అశ్విన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధి పనులు చేపట్టాలి

సారంగాపూర్, మే 26: బీర్‌పూర్‌లోని లక్ష్మీనరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరై, టెండర్లు పూర్తయినా పనులు ప్రారంభించడం లేదని బీఆర్ఎస్ నాయకుడు, ఆలయ మాజీ చైర్మన్ గోనె రమణారావు తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆలయ అభివృద్ధికి రూ. 45 లక్షలు మంజూరు కాగా, టెండర్లు సైతం పూర్తి చేసినట్లు చెప్పారు. సంబంధిత అధికారులు స్పందించి ఆలయ అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు.

క్రీడలతో మానసికోల్లాసం

బ్యాటింగ్ చేస్తూ పోటీలను ప్రారంభిస్తున్న విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

మేడిపల్లి, మే 26: క్రీడలతో మానసికోల్లాసంతోపాటు స్నేహభావం పెంపొందుతుందని విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. కట్లకుంట గ్రామంలో ఆదివారం ఉమ్మడి మేడిపల్లి మండల ఆదిశీనన్న టీం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించగా, ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, ఏనుగు రమేశ్‌రెడ్డి, గడ్డం నారాయణరెడ్డి, చేపూరి నాగరాజు, లక్ష్మణ్, నర్సారెడ్డి, జలందర్‌రెడ్డి, గంగారెడ్డి, లాజర్ బాయ్, గంగాధర్, రాజేందర్‌రెడ్డి, నర్సయ్య, శంకర్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్‌లో పాట చిత్రీకరణ

మేడిపల్లి, మే 26: కొండాపూర్‌లోని సీతారామస్వామి ఆలయంలో ఆదివారం ఫోక్ సాంగ్ చిత్రీకరణకు పూజలు నిర్వహించారు. అనంతరం పాటను చిత్రీకరించారు. కార్యక్రమంలో నటీనటులు నీతు క్వీన్, వంశీ, కెమెరామెన్ అరవింద్ కొంతం, కొరియోగ్రాఫర్ ప్రశాంత్, కావ్య, రీచా, నిర్మల, శ్రీశైని, తదితరులు పాల్గొన్నారు.

పాట చిత్రీకరణలో నటీనటులు

బాధిత కుటుంబాలకు పరామర్శ

మేడిపల్లి, మే 26: మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామానికి చెందిన శ్రీపతి గంగారాజం, ఎల్లయ్య, తొంబర్‌రావుపేట గ్రామానికి చెందిన బసవరాజు లక్ష్మి, భీమారం మండలం లింగంపేట గ్రామానికి చెందిన గోపు పెద్ద సాయిరెడ్డి ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబసభ్యులను ఆదివారం విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఏనుగు రమేశ్‌రెడ్డి, సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, చేపూరి నాగరాజు, సాయిని గంగారెడ్డి, గంగాధర్, దాసరి శంకర్, నారాయణరెడ్డి తదితరులున్నారు.

రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

కొడిమ్యాల, మే 26: మండలంలోని నల్లగొండ గ్రామ శివారులో వేములవాడ-జగిత్యాల ప్రధాన రహదారిపై ఆదివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వేములవాడ నుంచి జగిత్యాల వైపు వెళ్తున్న కారు నల్లగొండ శివారులోకి రాగానే ఎదురుగా వస్తున్న గ్రామానికి చెందిన మ్యాకల అంజయ్యను తప్పించబోయి అదుపుతప్పి బోల్తా పడింది. అంజయ్యతో పాటు కారులో ప్రయాణిస్తున్న పలువురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానికులు 108లో దవాఖానకు తరలించారు.

బాధితులను ఆదుకుంటాం

మేడిపల్లి, మే 26: మేడిపల్లి మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన దండుమల్ల వెంకటేశ్ ఇంటి పైకప్పు, మాకునూరి చిన్న కాశీరాం రేకుల షెడ్డు శనివారం ఈదురుగాలులు, వర్షానికి పూర్తిగా దెబ్బతిన్నాయి. ఆదివారం విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరిశీలించి, బాధితులతో మాట్లాడారు. ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ నాయకులు రమేశ్‌రెడ్డి, నరేశ్‌రెడ్డి, రాఘవరెడ్డి, ఎండీ షమీ, దశరథం, జయంత్ తదితరులు పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం

తెలంగాణచౌక్, మే 26: శ్రీసత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో జిల్లా చెస్ అకాడమీ సహకారంతో ఆదివారం శ్రీసత్యసాయిబాబా ఆలయంలో విద్యార్థులకు చెస్ పోటీలను నిర్వహించారు. విజేతలకు శ్రీసత్యసాయి సేవా సంస్థల ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు లింగమూర్తి బహుమతులు, ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు.

వైద్య శిబిరం

గ్రామస్తులను పరీక్షిస్తున్న డాక్టర్ కృష్ణతేజ

జగిత్యాల, మే 26: సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యుడు కృష్ణతేజ సుమారు 70 మంది గ్రామస్తులను పరీక్షించి, ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో మొబైల్ మెడికేర్ యూనిట్ సభ్యులు, ఆశ వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

మల్లాపూర్, మే 26: ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఉత్తమ గీత ప్రబోధక్ చీలమంతల ఛత్రపతి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని వాసవీమాత ఆలయంలో ఆదివారం గీత సత్సంగం ఆధ్వర్యంలో గీత జ్ఞాన యజ్ఞం కార్యక్రమం నిర్వహించగా, ఆయన ప్రారంభించి భగవద్గీత ప్రవచనాలను బోధించారు. భగవద్గీతను ప్రతి ఒక్కరూ చదవాలని సూచించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జోనల్ చైర్మన్ శివ శ్రీనివాస్, కార్యదర్శి రుద్ర రాంప్రసాద్, సభ్యులు శివ బుచ్చయ్య, రాంకిషన్ పాల్గొన్నారు.

పంక్చర్ దుకాణంలో అగ్ని ప్రమాదం

మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

కోరుట్ల, మే 26: పట్టణంలోని కంచరకుంట సమీపంలో జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న ఓ పంక్చర్ దుకాణంలో ఆదివారం అగ్ని ప్రమాదం జరిగింది. షాపు నిర్వాహకుడు మహ్మద్ కైసర్ తెలిపిన వివరాల ప్రకారం.. షాపు పక్కనే రైతులు వరి కొయ్యలకు నిప్పు పెట్టడంతో మంటలు ఎగిసి పడి షెడ్డు అంటుకున్నట్లు తెలిపారు. రెండు ఏయిర్ కంప్రెషర్లు, టైర్లు, ట్యూబులు, షెడ్డు పూర్తిగా దగ్ధమైనట్లు పేర్కొన్నారు. రూ. 1.50 లక్షల నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపాడు.

ఖాదీ వస్త్రాల కొనుగోలుపై 40 శాతం ప్రత్యేక తగ్గింపు

హౌసింగ్‌బోర్డుకాలనీ, మే 26: రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కరీంనగర్‌లోని కమాన్ నుంచి రూరల్ పోలీస్ స్టేషన్ రోడ్డులో గల మెట్‌పల్లి ఖాదీ భవన్‌లో వచ్చే నెల 8 వరకు ఖాదీ వస్త్రాలు 40శాతం ప్రత్యేక తగ్గింపు ధరకు లభిస్తాయని సంస్థ చైర్మన్ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, ఖాదీ భవన్ మేనేజర్ వీ భిక్షపతి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ప్రతి ఒక్కరూ ఖాదీ వస్త్రాలు కొనుగోలు చేసి, నేత కార్మికులకు ఉపాధి కల్పిస్తున్న ఖాదీ గ్రామీణ పరిశ్రమలను ప్రోత్సహించాలని కోరారు.